


గుప్పుమన్న విస్కీ వాసనకు ఒక్కసారిగా ఝాన్సీకి మెలకువ వచ్చేసింది.

లేతం నీలం రంగు కాంతి.. త్రిటైర్ కంపార్ట్‌మెంట్‌లో లోయర్ బర్త్‌పై నిద్రపోతున్న ఝాన్సీకి సడెన్‌గా మెలకువ వచ్చింది.

మద్రాస్ హౌరా మెయిల్ రాత్రి 10.30 ని॥లకు మద్రాసు సెంట్రల్ నుండి బయలుదేరిన కొద్ది సేపటికే కంపార్ట్ మెంట్ కండెక్టర్ టికెట్స్ చెక్ చేయడం.... లైట్లు ఆర్పి వేసి డిమ్ బ్లూ లైట్లు ఆన్ చేయడంతో పుస్తకం చదువుతున్న ఝాన్సీ చదువుకు స్వస్తి చెప్పి పక్క పరచుకొని బెర్త్‌పై రిలాక్స్ అవడం ఆలస్యం..... బాగా అలసి వుందేమో.... క్షణాల్లో నిద్రలోకి జారుకొంది.

మళ్ళీ సడెన్‌గా మేలుకొన్న ఆమె ముక్కుపుటాలకు విస్కీ వాసన యీసారి మరింత ఘాటుగా తగిలింది.

ఆమెకు ఎదురుగా లోయర్ బెర్త్‌పై కూర్చుని వున్న వ్యక్తి విస్కీ బాటిల్‌ను ఎత్తి నోట్లో పోసుకోవడం అంతడిమ్ లైటింగ్‌లో కూడా ఆమె స్పష్టంగా చూడగలిగింది.

త్రిటైర్ కంపార్ట్‌మెంట్‌లో... అందులో.... ప్రయాణంలో అంతరాత్రప్పుడు పబ్లిక్‌గా విస్కీ త్రాగడం ఆమెకు ఆశ్చర్యం కలిగించింది.

ఆమెకు తెలియనిదల్లా.... ప్రయాణంలోనూ.... త్రిటైర్ కంపార్ట్‌మెంట్‌లో విస్కీ తీసుకోవడానికి చాలా అనువైన ప్రాంతమనీ..... అర్ధరాత్రప్పుడు ఏది పుచ్చుకున్నా.... ఎవరూ గమనించలేరనీ!

లేవకుండానే ఝాన్సీ విస్కీ సీసాను.... త్రాగే వ్యక్తినీ మార్చి మార్చి చూస్తోంది. సోడా గానీ.... నీళ్ళు గానీ కలుపుకోకుండానే అతను విస్కీ త్రాగడం ఆమెకు ఆశ్చర్యం కలిగించింది.

బాటిల్‌ను బాగ్‌లో సర్దుకొని అతను లేచాడు... బహుశా బాత్‌రూం కోసమేమో!

లేచిన అతని ముఖం అంత బ్లూ డిమ్ లైటింగ్‌లో కూడా ఆమెకు క్షణ కాలం స్పష్టంగా కనిపించింది.

అతని ముఖం చూచి ఒక్కసారి ఆమె గతుక్కుమంది.

సందేహం లేదు! అతను..... అతను... అతని ముఖంపై... కుడి బుగ్గపై కత్తిగాటు.... గరుకు చెంపలు.... గుబురు మీసాలు... బుట్టలాంటి తల.... వాటి స్పర్శ!

ఝాన్సీకి ఒక్కసారి ఒళ్ళు గగుర్పొడిచింది.

అతను.... అతని బాటు మరో ముగ్గురు...

ఆరోజు....

మద్రాసునుండి విజయవాడ వరకూ తనూ... తన స్నేహితురాలు బయలుదేరారు. సరిగ్గా పగలు మూడు గంటలు దాటిన తరువాత ట్రైన్ బయలుదేరింది.

ట్రైన్‌లో పెద్దగా రష్ లేదు. ప్యాసింజర్లు బెంచీకి

ఒకరిద్దరు.. ఓ ఖాళీ బెంచీ చూసుకొని యిద్దరూ సెటిలయ్యారు.

మద్రాసు యూనివర్శిటీలో ఎం.ఏ., తెలుగు చేస్తూ.... యిద్దరూ వేసవి సెలవలకు యింటికి వెళ్ళిపోతున్నారు.

ఇద్దరికీ టైమ్ తెలియడం లేదు. యూనివర్శిటీ విషయాలు.... పర్సనల్ విషయాలు సాహితీ విషయాలు.... యిలా... యిలా... కాలం కదిలిపోతూనే వుంది.

ట్రైన్ బయలుదేరిన అరగంటకు గానీ వాళ్ళు గమనించలేదు.... తమకు ఎదురుగా నలుగురు అనాగరిక ఆటవికులు కూర్చున్నారని!

తన మీద పడిన వేరు శనగ కాయ తొక్కల్ని చూసి ఝాన్సీ చురుగ్గా వాళ్ళవైపు చూసింది.

"ఎందుకురా ఆ పాప మీద శనక్కాయ తొక్కల్ని వేస్తావ్! యిలా.... కమలా తొక్కల్ని వేయాలిగానీ...." తమిళ యాస స్పష్టంగా వినిపిస్తోంది.

కమలా పండు తొక్కలు వచ్చి వాళ్ళను తాకాయి.

ఝాన్సీ కోపం తారాస్థాయి నందుకొంది.

"ఎదురుగా.... మనుషులు కనిపించడం లేదా! మా మీదనా... తొక్కలు వేసేది! మీరు మనుషులా - పశువులా...." గట్టిగానే అరిచింది.

దాదాపు కంపార్ట్‌మెంట్‌లో వున్న కొద్ది జనం అక్కడకు చేరిపోయారు.

"పాపం... మొహం చూడు... ఎంతకంది పోయిందో! అయినా అంత గట్టిగానా కొట్టడం...." ఒకడు ఝాన్సీ చెంప మీద చేయి వేయబోయాడు.

"నన్ను ముట్టుకున్నావా.... జాగ్రత్త!"

"ముట్టుకుంటే.... ఏం చేస్తావే?"

"ఏం చేస్తానా?" కాలిచెప్పు తీయబోయింది.

వెంటనే వాడు ఆమె చేయి పట్టుకున్నాడు.

"ముట్టుకోవడమే కాదు..... ముద్దు కూడా పెట్టుకుంటా!"

మధురాతి మధురంగా.... ముగ్ధ మనోహరంగా.... మురిపెంగా. తన్మయత్వాన్ని కలిగిస్తూ.... తమకాన్ని పెంచుతూ..... నాలుగు గోడల మధ్య తొలి ముద్దు కోరుకునే కన్నె మనసుకు..... అందరి మధ్య..... పట్టపగలు... బలవంతంగా అందింది.





సీత బెంబేలెత్తిపోయింది.

"మేము మీ చెల్లెళ్ళ వంటి వాళ్ళం.... దయచేసి మమ్మల్నేమీ చేయకండి!" ఆమె చేతులు జోడించి ప్రార్థించింది.

"రక్షించండి.... మమ్మల్ని రక్షించండి..." తోటి ప్రయాణీకుల్ని అర్థించింది. వాళ్ళ అరుపులు విని కంపార్టుమెంటు చివర నుంచి ఇద్దరు యువకులు ఆ ఆకతాయిలను అడ్డుకోవడానికి వచ్చారు. అయితే ఆ యిద్దరినీ, ఆకతాయిలు కంపార్టుమెంట్ నుంచి బయటకు నెట్టారు.

"అడ్డం వస్తే... మీ ప్రాణాలు దక్కవు! ఖబడ్దార్!" అంటూ ఆటవికులూ బటన్ నైఫ్‌లు బయటకు తీశారు.

"అందరూ.... దూరంగా పోండి!"

నలుగురిలోనూ, ఇద్దరు మాత్రం బటన్ నైఫ్‌లు చూపిస్తూ ప్రయాణీకుల్ని, కంపార్ట్‌మెంట్ ఓ మూల తలుపుల వైపు తోసుకు పోయారు.

రైలు వేగంగా పరిగెడుతూనే వుంది.

ప్రయాణీకులంతా.... తలుపుల వద్ద.... లావెట్రీల మధ్య బందీలు కాని బందీలైనారు. వారందరినీ కాపలా కాస్తూ..... యిద్దరు నరరూప రాక్షసులు!

ఝాన్సీ, సీతల కేకలు వినిపిస్తూనే వున్నాయి.

అక్కడ.... ఎదురెదురు బల్లలపై పశుత్వం విజృంభించిన ఆ యిద్దరి ఆటవికుల చేతిలో....

'తొలిరేయికై.... తొలకరి వలపు జల్లుకై.... పులకింతల పున్నమికై.... పరవశత్వపు పరాకాష్ఠకై ఎదురు చూచి.... ఎంతో పదిలంగా దాచుకొనిన పరువాలు....' కొల్లగొట్ట బడ్డాయి! కదిలే కంపార్ట్ మెంట్‌లో.... ప్రకృతే ప్రేక్షకులుగా... ప్రయాణీకులే సాక్షులుగా....

"గుంట బంగినపల్లి మావిడి పండులా వుందిరా!"

"పలక మారిన జాం పండులా వుందిరా... పిల్ల!" ఆ యిద్దరూ వచ్చి బటన్ నైఫ్‌లు అందుకున్నారు. అందాకా కావలి వున్న యిద్దరూ కంపార్ట్ మెంట్‌లోకి వెళ్ళారు.

మళ్ళీ ఝాన్సీ, సీతల కేకలు వినిపించాయి. మరో యిద్దరు యువకులు కదలబోయారు. ఒకడి చేతిలోని కత్తి ఓ యువకుని భుజాన్ని గాయపరచింది.

"ఊరుకో బాబూ! మనమేం చేయగలం?" ఓ నడివయసాయన అన్నాడు.

"మనమేమీ చేయలేమా! అదే..... నీ కూతురికి జరిగితే...." ఓ యువకుడు ఆవేశ పడిపోయాడు.

"ఆవేశ పడి ఏం చేయగలవు బ్రదర్! ప్రాణాలు అర్పించి అయినా ఆ పిల్లలను మనం కాపాడగలిగామా!" మరో నెరిసిన జుత్తు గలాయన రాజీగా అన్నాడు.

"ఒక్కడుగు ముందుకు వేస్తే.... ప్రాణాలు తీస్తాం." మరొకసారి యిద్దరూ కత్తులు ఝుళిపించారు.

"అబ్బా!"అంటూ మూలుగుతున్న గాయపడ్డ యువకునికి మరో ప్రయాణీకుడు హ్యాండ్ కర్చిఫ్‌తో ప్రథమ చికిత్స చేస్తున్నాడు.

ఇంతలో తారాస్థాయినందుకున్న ఝాన్సీ, సీతల కేకలు ఆగిపోయాయి.

మరో పదినిమిషాలు గూడూరు స్టేషన్‌లో రైలు బండి ఆగడం.... ఆ నలుగురూ దర్జాగా దిగి వెళ్ళిపోవడం క్షణంలో జరిగిపోయింది.

"పాపం! మీకెంత అన్యాయం జరిగిందమ్మా!"

"వాళ్ళు మనుషులు కారమ్మా.... నర రూప రాక్షసులు!"

"అయ్యో! పాపం! జరగరాని ఘోరం జరిగిపోయింది."

## అదే తేడా!

*ఐశ్వర్యారాయ్ ఈ మధ్య అభిషేక్ బచ్చన్‌ని గురించి ఓ చిత్రమయిన స్టేట్‌మెంట్ ఇచ్చింది. "అభిషేక్ ఇంతకు ముందు రొమేన్స్ చేయడానికి భయపడిపోతుండే వాడు. ఇప్పుడు వీరవిహారం చేస్తున్నాడు. పైగా ఎంకరేజ్ చేస్తున్నాడు కూడా" అంటోంది. (అంటే అభిషేక్, ఐశ్వర్యతో కూడా రొమేన్స్ మొదలు పెట్టాడా?)*

## కరీనా చిలుక పలుకులు

*"సెట్‌లో అందరి ముందూ రొమేన్స్ చేయాలంటే 'మూడ్' వుండాలి. ఆ మూడ్ ఎలా వస్తుంది? మనసుకి నచ్చిన మగాడుంటే వస్తుంది. ఎంత నటన అయినా మనసుకీ నచ్చాలి కదా! హృతిక్‌తో రొమేన్స్ చేయడం చాలా ఈజీ. చాలా మ్యాన్లీగా వుంటాడు. మన ప్రమేయం లేకుండానే ఇన్‌వాల్వ్‌మెంట్ వచ్చేస్తుంది. ఒక్క మాటలో చెప్పాలంటే బాలీవుడ్ వండర్‌బాయ్ హృతిక్!" (కరీనా మాటలు నేర్చింది మరి. హృతిక్‌తో దేనికైనా రెడీ! అని యిండైరెక్ట్‌గా చెబుతున్నట్లుంది కదూ!)*

"మీదే వూరమ్మా! ఏం చేస్తుంటారు?"

తోటి ప్రయాణీకుల ఓదార్పులు, కన్నీటి తుడుపులు, స్వాంతన వచనాలు పోయిన పరువును నిలబెట్టగలుగుతాయా! జరిగిపోయిన అన్యాయాన్ని నివారించగలుగుతాయా! కిరాతకంగా.... ఘోరంగా.... వారికంటిన మలినాన్ని కడుగగలుగుతాయా!

అందుకే.... అందుకే.... యిద్దరూ అలాగే వుండి పోయారు.... భౌతికంగా.... మానసికంగా రోదిస్తూ!

మొదట వెక్కి వెక్కి వేదన క్రమేపీ నిర్వేదంగా.... నిర్లిప్తంగా మారిపోయింది. ఇద్దరూ అలానే వుండిపోయారు.... దిగవలసిన స్టేషన్ వచ్చేంత వరకూ!

మర్నాడు పేపర్లు గగ్గోలు పెట్టాయి.... బాక్సులు కట్టి మరీ ప్రచురించాయి.... 'రైలు దురాగతాన్ని!' సభ్యసమాజం దుయ్యబట్టింది.... అందరూ.... దోషుల్ని పట్టుకోవాలని పట్టుపట్టారు. సభలు పెట్టారు..... ఊరేగింపులు తీశారు.

కాలం గడిచిపోయింది.

మాది కాదంటే.... యీ కేసు మాది కాదని.... అందరూ దులుపుకున్నారు.

అయినా.... ఝాన్సీ మదిలో ఆ పరాభవాగ్ని రగులుకుంటూనే వుంది. అది అసలు ఆరితేగా? దెబ్బ కొట్టిన వేటగాడు మరిచిపోతాడేమో..... దెబ్బ తిన్న లేడి మరువగలుగుతుందా!

మళ్ళీ యిన్నాళ్ళకు.... యీ రూపంలో..... ఆ నర రూప రాక్షసుడు.... ప్రత్యక్షమయ్యాడు. ఝాన్సీ మనసు భగభగమని మండుతోంది!

ఇంతలో..... టక టక మంటూ పోలీసుల బూట్ల చప్పుళ్ళు వినిపిస్తున్నాయి. ఇద్దరు కాదు..... ముగ్గురు కాదు.... చాలామంది.... చాలా మంది కంపార్ట్‌మెంటులన్నీ గాలిస్తున్నారు.

"ఎందుకు.... యింత హడావిడి! ఇంతమంది పోలీసులు తెగ తిరుగుతున్నారు?" ప్రయాణీకుల్లో ఎవరో ప్రశ్నించడం ఝాన్సీకి వినిపించింది.

"ఎందుకేమిటి? రాజీవ్ గాంధీ హంతకులు శివరాజన్, శుభలు యీ ట్రైన్‌లోనే ప్రయాణిస్తున్నారని సమాచారం అందిందట! అందుకే యింత హడావిడి!"


"అయితే.... ట్రైన్‌లో గొప్ప బందోబస్తే ఉందన్న మాట!"

"గొప్ప బందోబస్తే అని మెల్లగా అంటావేం? చిన్న ఆచూకి దొరికినా.... ఏ మాత్రం తేడా వచ్చినా సరే..... యింతే సంగతులు!"

సరిగ్గా... అప్పుడే ఝాన్సీకి కనిపించాడు. ఆ నర రూప రాక్షసుడు... విస్కీ పుచ్చుకున్న వాడు మెల్లగా బెర్త్ వైపు వస్తున్నాడు. ఝాన్సీ హడావిడిగా లేచినట్లు లేచింది.

అతను తూలి ఝాన్సీపై పడబోతో ఆమెను చూచాడు. అతని కళ్ళ ముందు మెరుపుల మరకలు!

పైట జారిన భంగిమలో.... నీలి వెలుగు నీడల్లో.... ఆ వంపు సొంపులు! తూలి పోయినట్లు ఆమె భుజాలపై చేతులు వేసి కూర్చుండి పోయాడు. ఆమెకు కూడా అదే కావలసింది!



## 'సందడి' లేదు

'పెళ్ళి సందడి' అంత పెద్ద హిట్ అవుతుందనుకున్నారు 'ప్రేమ సందడి' చిత్రం. అయితే ఈ సినిమా ఆశించిన విజయం సాధించలేకపోయింది. శ్రీకాంత్ సూప్‌లో పడ్డాడు. మనకున్న మంచి హీరో శ్రీకాంత్. ఈ సినిమా ఇలా డిజప్పాయింట్ చేసే సరికి శ్రీకాంత్ ఆలోచనలో పడ్డ మాట అటుంచితే నిర్మాత, దర్శకులూ ఆలోచనలో పడి తీరతారు. అందుకే 'శ్రీకాంత్' షూటింగ్స్‌లో సందడి వుండడం లేదు మరి!

ఆమె ఎదురు బెర్త్‌పై కూర్చుంది. అప్రయత్నంగా పైట భుజం పై వేసింది. అయినా... పూర్తిగా కప్పని పైట మాటు నుండి పరువాలు తొంగి చూస్తూనే వున్నాయి.

అతనికి కొద్దిగా మత్తు దిగినట్లయింది. ఝాన్సీ లాంటి పరువాల బొమ్మను.... ఆ దశలో.... ఆ సమయంలో చూడడంతో!

కూర్చున్న వాడు మళ్ళీ లేవబోయి.... ఆమె భుజాలపై చేతులు వేశాడు 'సారీ' అంటూనే! ఈసారి ఆమె అతని భుజంపై చేయి వేసింది.

అంతటి మత్తులోనూ ఆమె కనుసైగ చేయడం.... అతనికి స్పష్టంగా కనిపించింది.

రైల్వే కంపార్ట్‌మెంట్‌లో సాయుధ పోలీసుల పెట్రోలింగ్ ఉధృతమైంది.

ఝాన్సీ మెల్లగా లేచింది... అతన్ని రమ్మనమంటూ సైగ చేసింది.

ఆమె బాత్‌రూం వైపు సాగిపోతోంది.... వెనుకనే తోకాడించుకునే కుక్క పిల్లలా.... ఆ 'విస్కీ' పురుషుడు అనుసరించాడు.

'కామా తురాణాం... నభయం... నలజ్జా'

బాత్ రూంలోకి వెళ్ళి తలుపు దగ్గరకు వేసింది. మెల్లగా అతనూ బాత్ రూంలోకి జొరబడ్డాడు.

అనేక జతల బూట్ల చప్పుళ్ళు ఆ కంపార్ట్‌మెంట్‌లోకి వచ్చేశాయి.

'బచావో.... సేవ్‌మీ.... కాపాడండి....'

గట్టిగా కేకలు వేసుకుంటూ బాత్ రూం తలుపు తీసుకుని వస్తున్న ఆమెకు ఎదురుగా.... అరడజను మంది సాయుధ రిజర్వ్ పోలీసులు!

చెరిగిన జుట్టుతో... చిరిగిన జాకెట్‌తో... ఝాన్సీ!

"దట్ రాస్కెల్.... దట్ స్కాండ్రల్...." బాత్ రూంలో అతన్ని చూపించింది.

వారికి అర్థమైంది ఒక్కటే! ఆమె రైల్వే కంపార్ట్‌మెంట్ బాత్ రూంలో రేప్ చేయబడబోయింది.

వెంటనే.... సగం మత్తులో వున్న అతను బయటకు లాగి వేయబడ్డాడు.

అతనికి ఏం జరిగిందో అర్థమయ్యేలోపునే.... దెబ్బలు.... లాఠీల దెబ్బలు.... తలపై... భుజాలపై... వీపుపై!

"అప్పా! అమ్మా!" మూలిగాడు.

ఇంతలో ట్రైన్ ఆగింది.... ఏదో స్టేషన్ వచ్చినట్లుంది.

"ఈ రాస్కెల్‌ను రైల్వే పోలీస్ స్టేషన్‌లో హాండ్ ఓవర్ చేయండి. ఎఫ్.ఐ.ఆర్.... ఫైల్ చేయండి" బహుశా అతను ఎస్.ఐ. అయివుంటాడు.

కంపార్ట్‌మెంట్‌లోంచి బలవంతంగా దించి వేయబడుతున్న అతనికి మత్తు పూర్తిగా దిగిపోయింది.

పోలీసులతో ఏదో గొణుగుతూ బలవంతంగా దిగేవాడిలా వెను దిరిగి చూచాడు.

సందేహం లేదు! ఆమె.... ఆమె... తాము పట్టపగలు అత్యాచారం జరిపి జల్సాగా... ట్రైన్ దిగిపోయిన సంఘటన కళ్ళ ముందు మెదిలింది.

అందాకా విరబోసుకున్న జుట్టును ముడుచుకుంటున్న ఆమెను గుర్తించాడు.

"చల్.... బాడ్‌ఖవ్!" పెడరెక్కలు విరిచి అతన్ని పోలీసులు తీసుకు వెళ్తుంటే ఆమె ఆనందంగా.... మహదానందంగా... చూచింది.

మనోహరంగా... ముగ్ధ మనోహరంగా ఝాన్సీ నవ్వుకుంది.

"వాడి లగేజి కూడా ఉన్నట్టుంది. దాన్ని బయటకు విసిరేయండి!" మిగిలిన కానిస్టేబుళ్ళకు ఎస్.ఐ. ఆర్డర్ జారీ చేశాడు.

"ఇంక మీకేమీ ఫరవా లేదమ్మా! వెళ్ళి హాయిగా నిదురపోండి!"

తృప్తిగా.... సంతృప్తిగా... ఝాన్సీ తన బెర్త్ వైపు కదిలింది.

ఆమె మనసంతా ఎంతో సంతోషంగా వుంది.... ఆ విధంగా అతన్ని శిక్షించినందులకు! కానీ.... ఆమె ఎవ్వరికీ చెప్పని ఒకే ఒక నిజం....'తానే అతన్ని బాత్‌రూంలోకి రమ్మనమన్నదనీ... అతను రేప్ చేయక పోయినా... రేప్ చేయబోయినట్లు నటించిందనీ!" ❋